## 363వ అధ్యాయం

## ٣٦٣ - بَابُ النَّهْيِ عَنِ الْمُسَافَرَةِ بِالْمُصْحَفِ إِلَى بِلَادِ الْكُفَّارِ إِذَا خِيفَ وُقُوعُهُ بِأَيْدِي الْعَدُوِّ

## ఖుర్‌ఆన్ దైవతిరస్కారుల చేతుల్లోకి వెళ్ళిపోయే ప్రమాదముంటే వారి ప్రాంతాలకు ప్రయాణం చేసినప్పుడు దాన్ని వెంట తీసుకొని వెళ్ళరాదు

١٧٩٦ - عَن ابْنِ عُمَرَ رَضِيَ اللهُ عَنْهُمَا قَالَ: نَهَى رَسُولُ اللهِ ﷺ أَنْ يُسَافَرَ بِالْقُرْآنِ إِلَى أَرْضِ الْعَدُوِّ. متفقٌ عليه.

1796. హజ్రత్ ఇబ్నె ఉమర్ (రజి) కథనం ప్రకారం ఖుర్‌ఆన్ వెంట పెట్టుకొని శత్రు ప్రాంతాలకు ప్రయాణం చేయటాన్ని దైవప్రవక్త (సల్లం) వారించారు. *(బుఖారీ-ముస్లిం)*

*(సహీహ్ బుఖారీలోని జిహాద్ ప్రకరణం - సహీహ్ ముస్లింలోని ఇమారత్ ప్రకరణం)*

### ముఖ్యాంశాలు

శత్రువులు ఖుర్‌ఆన్ పట్ల అనుచితంగా, అమర్యాదకరంగా ప్రవర్తిస్తారన్న భయంతో ఇలా చెప్పటం జరిగింది. ఒకవేళ అటువంటి ప్రమాదాలేవీ లేనప్పుడు ఖుర్‌ఆన్‌ను వెంట తీసు కెళ్ళటంలో తప్పులేదు. ప్రస్తుత కాలంలో అవిశ్వాసుల దేశాల్లో సైతం లక్షలాది ముస్లింలు నివసిస్తున్నారు. అటువంటి ప్రదేశాలకు కేవలం ఖుర్‌ఆన్ మాత్రమే కాదు ఇస్లామీయ సాహిత్యం మొత్తం తీసుకు వెళ్ళాల్సిన అవసరం ఉంటుంది.